

# ఎల్లో సింగం
## YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 234 | పేజీలు 11 | వెల 4/- | శనివారం 2 ఆగష్టు 2025


జమ్మలమడుగు ప్రజావేదిక వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేతలకు ఉచిత విద్యుత్ పంపిణీ, కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పెన్షన్లకు రూ.520 కోట్ల కేటాయింపు, 2029 నాటికి కడప స్టీల్ ప్లాంట్ ప్రారంభం వంటి సంచలన నిర్ణయాలతో రాష్ట్ర అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధికి స్పష్టమైన రోడ్‌మ్యాప్, నాలుగు జిల్లాలకు సాగునీటి ప్రాజెక్టుల వేగవంతీకరణ, "అన్నదాత సుఖీభవ" కింద రైతులకు నగదు జమ, ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో ప్రజల మనసు గెలుచుకుంటున్న చంద్రబాబు, గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ సంక్షేమ పాలనకు నూతన దిక్సూచి కలిగించారు.



# నేతన్నలకు చంద్రన్న గుడ్ న్యూస్

- మగ్గాలకు 200-500 యూనిట్ల ఉచిత విద్యుత్
- కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
- 2029లో కడప స్టీల్ ప్లాంట్ ప్రారంభం
- వైసీపీ తప్పుడు ప్రచారాలపై సీఎం విరుచుకుపాటు
- లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్లు పంపిణీ
- నేడే అన్నదాత సుఖీభవ.. రైతుకు రూ.7వేలు జమ"
- ఘరానా మోసగాడు జగన్
- చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
- సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు
- జమ్మలమడుగు ప్రజావేదికలో సీఎం చంద్రబాబు



# పర్యాటకంగా గండికోట

## అభివృద్ధికి చంద్రబాబు మాస్టర్‌ప్లాన్

- డిసెంబర్ 26, 27న గండికోట ఉత్సవాలు
- గ్రాండ్ కాన్యన్‌కు రూపురేఖలే మార్చే టూరిజం ప్రాజెక్టులు
- సాస్కి కింద రూ.78 కోట్లతో గండికోట అభివృద్ధికి శంకుస్థాపన
- వ్యూపాయింట్, రోప్‌వే, గ్లాస్ వాక్‌వే, హెలిరైడ్స్.. అద్భుత పర్యాటక సౌకర్యాలు
- టెంట్ సిటీ, స్టార్ హోటల్స్, బోటింగ్, లైట్ అండ్ సౌండ్ షోలు ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా రూ.500 కోట్ల పర్యాటక ఒప్పందాలు
- ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన సీఎం చంద్రబాబు
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా.. పెట్టుబడిదారులకు ఆహ్వానం
- 7 యాంకర్ హబ్‌లు, 25 థీమాటిక్ టూరిజం సర్క్యూట్‌లు
- కారవాన్, అడ్వెంచర్, వెల్‌నెస్ టూరిజానికి ఏపీలో విస్తృత అవకాశాలు
- గండికోటలో ఏపీ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన సీఎం చంద్రబాబు

గండికోటను ప్రపంచస్థాయి పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్‌తో ముందుకు సాగుతున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. భారత గ్రాండ్ కాన్యన్‌గా ప్రసిద్ధిగాంచిన గండికోట అభివృద్ధికి రూ.78 కోట్ల సాస్కీ ప్రాజెక్టు ప్రారంభించడంతో పాటు, రోప్‌వే, టెంట్ సిటీ, హెలిరైడ్స్ వంటి అనేక ఆకర్షణలు అందుబాటులోకి రానున్నాయి.



71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో 'భగవంత్ కేసరి' ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికై, తెలుగు సినీ ప్రపంచానికి గర్వకారణంగా నిలిచింది. నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు తెలుగు ప్రేక్షకుల అభిమానం, చిత్రబృంద శ్రమకు నిదర్శనం. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ చిత్రబృందానికి, ఇతర అవార్డు గ్రహీతలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భావోద్వేగానికి, శక్తివంతమైన కథనానికి అద్దం పట్టిన ఈ సినిమా, మరోసారి తెలుగు చిత్రసీమ ప్రతిష్టను దేశవ్యాప్తంగా చాటింది.

# నేతన్నలకు చంద్రన్న గుడ్ న్యూస్

## ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం



- మగ్గాలకు 200-500 యూనిట్ల ఉచిత విద్యుత్
- కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
- 2029లో కడప స్టీల్ ప్లాంట్ ప్రారంభం
- వైసీపీ తప్పుడు ప్రచారాలపై సీఎం విరుచుకుపాటు
- ఘరానా మోసగాడు జగన్
- చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
- సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు
- లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్లు పంపిణీ
- నేడే అన్నదాత సుఖీభవ.. రైతుకు రూ.7వేలు జమ”
- జమ్మలమడుగు ప్రజావేదికలో సీఎం చంద్రబాబు

**జమ్మలమడుగు, ఆగస్ట్ 1(ఎల్లో సింగం):**
చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్ర మాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. ఇదే సమయంలో వైసీపీ విధానాలను ఎండగట్టారు. చంద్రబాబు మాట్లాడుతూ... “రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసం౯మైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170కోట్లు, కేరళ రూ.7,295కోట్లు, హర్యానా రూ.7,194కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520కోట్లు ఖర్చు పెడుతున్నాం’ అని సీఎం వివరించారు.

### చెడగొట్టడం తేలిక..నిలబెట్టడమే కష్టం

‘దేన్నైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక...నిలబెట్టడమే చాలా కష్టం. విధ్వంసం చేయడం నిమిషం పని. గత ఐదేళ్లు అదే జరిగింది. కేంద్రం ప్రాయోజిత పథకాలు నిలిపేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మే నెలలో జరిగిన మహానాడు వేదికగా కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది’ అని సీఎం వివరించారు.

### నాలుగు ఉమ్మడి జిల్లాలకు సాగునీరు

‘రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రినీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.’ అని సీఎం అన్నారు.

### జగన్ ఘరానా మోసగాడు

‘వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మందలించాల్సిందిపోయి.. ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి.? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి అసౌర్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం’ అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

### సీమ పారిశ్రామికాభివృద్ధికి రోడ్ మ్యాప్

‘పారిశ్రామికంగా సీమ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ తయారుచేశాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఓర్వకల్లు–లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. ఆర్ అండ్ బీ రోడ్లన్నీ బాగుచేస్తాం. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా రూ.43,604 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీలో రూ.44 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ.12,441 కోట్లకు పైగా ఖర్చు చేయగా గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. అవుకు, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి, గండికోట, బ్రహ్మంసాగర్, మైలవరం ప్రాజెక్టులు పూర్తి చేసింది టీడీపీనే. సముద్రంలోకి పోయే నీటిని మనం వాడుకుంటే ఏపీ, తెలంగాణలో కరువు ఉండదు. అదృష్టవశాత్తు రాష్ట్రంలో రిజర్వాయర్లు ఉన్నాయి. వాటిలో నీరు నిల్వ పెట్టుకుంటే సాగుకు ఇబ్బంది ఉండదు. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేసే కార్యక్రమానికి టీడీపీనే శ్రీకారం చుట్టింది. దీని వల్ల రైతుల ఆదాయం పెరుగుతోంది’ అని సీఎం తెలిపారు.

### నేడు అన్నదాత సుఖీభవ

‘2024 ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయం అందించారు. సుపరిపాలనలో తొలిఅడుగు వేశాం. కేంద్ర సాయంతో కలిపి ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పాం. చెప్పినట్టే రేపు అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ. 14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించుకోవాలి. అలాగే 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే గత ఐదేళ్లలో దాన్ని నిలిపేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం’ అని సీఎం ప్రకటించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో 12 చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.30 కోట్లు విడుదల చేస్తాం. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేస్తాం. గండికోట రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకుంటాం’ అని భరోసా ఇచ్చారు.

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన సీఎం

జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం ప్రజావేదిక కార్యక్రమానికి హాజరయ్యే ముందు పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్ అందించారు. కాసేపు వారితో ముచ్చటించారు. అలివేలమ్మ ఇంట్లో ఉన్న చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఆమెకు పింఛను అందజేసి ఇంటినుంచి బయటకు వస్తున్న సమయంలో పక్షవాతంతో బాధపడుతున్న వెలిగండ్ల మునీంద్ర తనకు పింఛను మంజూరు చేయాలని అభ్యర్థించారు. అతని పరిస్థితిని చూసిన సీఎం చంద్రబాబు తక్షణమే మునీంద్రకు పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి ఆటోడ్రైవర్ జగదీష్ ఆటోలో ప్రజావేదికకు చేరుకున్నారు.





# పర్యాటకంగా గండికోట

## అభివృద్ధికి చంద్రబాబు మాస్టర్‌ప్లాన్

- **డిసెంబర్ 26, 27న గండికోట ఉత్సవాలు**
- **గ్రాండ్ కాన్యన్‌కు రూపురేఖలే మార్చే టూరిజం ప్రాజెక్టులు**
- **సాస్కి కింద రూ.78 కోట్లతో గండికోట అభివృద్ధికి శంకుస్థాపన**
- **వ్యూపాయింట్, రోప్‌వే, గ్లాస్ వాక్‌వే, హెలిరైడ్స్.. అద్భుత పర్యాటక సౌకర్యాలు**
- **టెంట్ సిటీ, స్టార్ హెూటల్స్, బోటింగ్, లైట్ అండ్ సౌండ్ షోలు ఏర్పాటు**
- **రాష్ట్రవ్యాప్తంగా రూ.500 కోట్ల పర్యాటక ఒప్పందాలు**
- **ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన సీఎం చంద్రబాబు**
- **పర్యాటక రంగానికి పారిశ్రామిక హెూదా.. పెట్టుబడిదారులకు ఆహ్వానం**
- **7 యాంకర్ హబ్‌లు, 25 థీమాటిక్ టూరిజం సర్క్యూట్‌లు**
- **కారవాన్, అడ్వెంచర్, వెల్‌నెస్ టూరిజానికి ఏపీలో విస్తృత అవకాశాలు**
- **గండికోటలో ఏపీ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన సీఎం చంద్రబాబు**

**కడప/గండికోట, ఆగస్టు 1(ఎల్లో సింగం):** పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం గండికోట వద్ద ఆంధ్రప్రదేశ్ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రకృతి వరప్రసాదంగా ఏర్పడిన గండికోట ప్రాంతం భారత్ గ్రాండ్ కాన్యన్ గా పేరొందిందని అన్నారు. దీంతో పాటు 13 శతాబ్దంలో కాకతీయులు నిర్మించి, ఆ తర్వాత విజయనగర రాజులు పాలించిన ఈ ప్రాంతం చారిత్రక సంపదకు ప్రతిరూపంగా ఉందని స్పష్టం చేశారు.



గండికోట ప్రాంతాన్ని సాస్కి కింద రూ.78 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అద్భుతమైన పర్యాటక కేంద్రంగా గండికోటను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే పర్యాటకులు బస చేసేలా స్టార్ హెూటళ్ల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పర్యాటక ప్రాంతాల్లో 50 వేల హెూటల్ గదుల నిర్మాణం చేసేలా కార్యాచరణ చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్ తో పాటు కోట వద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు.

ఈ ప్రాజెక్టు సందర్శించిన వారికి మంచి అనుభూతి కలిగేలా రోప్ వే, గ్లాస్ బాటమ్ వాక్ వే, లైట్ అండ్ సౌండ్ షోలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది చివరి కల్లా టెంట్ సిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గ్రాండ్ కాన్యన్ ను ఆకాశం నుంచి వీక్షించేందుకు హెలిరైడ్స్ కూడా సెప్టెంబరు నుంచి మొదలు అవుతాయన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కారావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు.

### రూ.500 కోట్ల విలువైన పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు

రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఒప్పందాలు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. ఈజ్ మై ట్రిప్, హిల్టన్ హెూటల్స్ సహా వివిధ సంస్థలు ఏపీ టూరిజం కార్పోరేషన్‌తో రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాయి. గండికోటతో పాటు శ్రీశైలం, మంత్రాలయం, తిరుపతి తదితర ప్రాంతాల్లో హెూటళ్ల నిర్మాణం, అడ్వెంచర్ స్పోర్ట్స్, హై రోప్, కయాకింగ్, జెట్ స్కీయింగ్ లాంటి ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఒప్పందాలు కుదిరాయి. కేంద్రప్రభుత్వ పథకాలైన సాస్కి, స్వదేశ్ దర్శన్ పథకాల కింద గండికొట, బొర్రా గుహలు, అహెూబిలం, నాగార్జున సాగర్ ప్రాంతాల్లో వివిధ టూరిజం ప్రాజెక్టులను సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఏపీలో అమలు చేస్తున్న టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా కల్పిస్తున్నామని అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి పెట్టుబడి దారులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎకో టూరిజం, అడ్వెంచర్, క్రూయిజ్, వెల్ నెస్, కారావాన్, గోల్ఫ్, హెరిటేజ్, టెంపుల్ టూరిజం ప్రాజెక్టులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. విశాఖ, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోటలను 7 యాంకర్ హబ్‌లు గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. అలాగే 25 థీమాటిక్ సర్క్యూట్‌లను కూడా ప్రకటించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హెూమ్ స్టేలను కూడా ప్రోత్సహిస్తామని అన్నారు. రాష్ట్రస్థాయిలో 8 పర్యాటక ఈవెంట్లను నిర్వహించటంతో పాటు జిల్లాల వారీగానూ కార్యక్రమాలు, టూరిజం ఫెస్టివల్స్ నిర్వహిస్తామన్నారు. అంతకుముందు గండికోట గ్రాండ్ కాన్యన్ సందర్శించిన ముఖ్యమంత్రి అక్కడే ఉన్న టూరిస్ట్ గైడ్, పర్యాటకులతో కొద్దిసేపు మాట్లాడారు.






# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**- 1 వ తేది వస్తే అవ్వా తాతల ముఖాల్లో ఆనందం చూస్తున్నాము.**

**- నియోజకవర్గ వ్యాప్తంగా 789 స్పౌజ్‌పెన్షన్లు మంజూరయ్యాయి.**

**- అన్నదాతలను ఆదుకునే అన్నదాత సుఖీభవ అమలు రేపే..**

**- ఎన్నికలకు ముందు చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తున్నాం.**

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

కోవూరు:ఎల్లో సింగం

పేదల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అందించే సామర్థ్యం కూటమి ప్రభుత్వానికి మాత్రమే వుందన్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆచరణలో అమలు చేసి చూపిస్తున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మళ్ళదిబ్బ – గాంధి గిరిజన సంఘంలో ఆమె ఇంటిటికెళ్ళి పెన్షన్ల పంపిణి చేపట్టారు. ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్టం ఆర్ధిక సంక్షోభంలో వున్నా ప్రతి నెల క్రమం తప్పకుండా 1 వ తేది పెన్షన్ పంపిణి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 1 వ తేది ఆదివారం మరేదైనా సెలవు దినం వస్తే ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణి చేస్తూ మానవత్వం చాటు కుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నాడు అన్న ఎన్టీఆర్ 250 రూపాయలతో పెన్షన్ ప్రారంభిస్తే నేడు చంద్రబాబు 4 వేలకు పెంచారన్నారు. అవ్వా తాతలు మరొకరిపై ఆధార పడకుండా గౌరవప్రదమైన జీవితం గడిపేందుకై 3 వేలున్న పెన్షన్ 4 వేలుకు పెంచారన్నారు. గతంలో ఇస్తున్న 3 వేల రూపాయలున్న పెన్షన్ మొత్తాన్ని 6 వేలకు పెంచి దివ్యాంగులకు ఆర్ధిక భద్రత కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా 789 స్పౌజ్‌పెన్షన్లు మంజూరయ్యాయని కొత్తగా పెన్షన్లకు అర్హులైన వారు సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముందు చేసిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తున్నామని రేపే అన్నదాతలను ఆదుకునే అన్నదాత సుఖీభవ పథకం అమలులోకి రానున్నదనన్నారు. దీపం పథకం ద్వారా అక్క చెల్లెమ్మలు ఏడాదికి 3 సిలెండర్లు అందిస్తున్నాం, కుటుంబంలో బడి ఈడు పిల్లలు ఎంతమంది వున్నా ఎటువంటి పరిమితులు లేకుండా ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం మేలు తల్లికి వందనం పథకం మేలు చేసామన్నారు. ఆగష్టు 15 న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గతంలో తట్టెడు మట్టికి నోచుకోని రోడ్ల బాగుచేసున్నాం. రాష్టాన్ని పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఐటీ మంత్రి లోకేష్ గారు కృషి చేస్తున్నారని కొనియాడారు. కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, కోవూరు టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి తో పాటు టిడిపి బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ ,,పేదలకు కొండంత భరోసా

**- లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు స్వయంగా పంపిణి**

**-చేసిన ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య**

**- గత వైసీపీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే .**



చీరాల ఎల్లో సింగం

చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శరవేగంగా సాగుతుంది. ఈక్రమంలోనే చీరాల మండలం దేవాంగ పూరి గ్రామా పంచాయితీ ,అయోధ్యనగర్ లో అధికారులు ,సిబ్బందితో కలిసి చీరాల ఎమ్మెల్యే %వీవీ% కొండయ్య గారు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛను అందించారు. గ్రామంలోని ప్రతి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి మరి ఫించన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండయ్య గారు ,, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇక ఇదే క్రమంలో వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో సచివాలయం 2 నెహ్రూ బొమ్మ ప్రాంతంలో ,చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు గణపతి టవర్స్ సమీపంలోని పలువురు లబ్దిదారులకు ఎమ్మెల్యే కొండయ్య గారు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే %వీవీ% కొండయ్య మాట్లాడుతూ పేదరికం లేని సమాజమే కుటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు . సంపద సృష్టించి, పేదలకు పంచుతామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేసినట్లు అబద్ధాలతో కాలం గడపబోమని కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తామని వివరించారు. "పింఛన్లు తీసుకున్న లబ్ధిదారులు,ప్రజలు అవసరమైన సమయంలో కూటమి ప్రభుత్వానికి ,సీఎం చంద్రబాబు గారికి నెత్తికంగా మద్దతుగా నిలవాలన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజ స్థాపనకు కూటమి సర్కార్ %ఫా%4 కార్యక్రమం ద్వారా శ్రీకారం చుట్టిందన్నారు . ఇదే క్రమంలో గత వైసీపీ ప్రభుత్వం పై ఎమ్మెల్యే కొండయ్య నిప్పులు చెరిగేరు. జగన్ అండ్ కో రాష్ట్రంలో డెవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కళలు కంటున్నారని.. వైసీపీ అధికారంలోకి వచ్చేది ఏమి లేదని ఎద్దేవా చేశారు. అసలు మద్యంపానం నిషేధిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ ,,నేడు అదే మద్యంపాలసీలో వేలకోట్ల అవినీతికి తెరలేపి,,,తద్వారా ప్రజాధనాన్ని లూటీ చేయిందన్నారు. ఈ క్రమంలోనే లిక్కర్ స్కామ్ లో వైసీపీ నేతలతో పాటుగా అందుకు సహకరించిన అధికారులు కూడా జైళ్ల పాలవుతున్నారన్నారు. సంక్షేమం ఇవ్వలేదనేవారు కళ్లుంటే చూడాలని,, మనసుంటే ఆలోచించాలన్న ఎమ్మెల్యే ,,, ఎవరైనా వచ్చి ఏమిచ్చారని అడిగితే ప్రజలు ,లబ్ధిదారులు కూటమి అందిస్తున్న సంక్షేమ ఫలాల గూర్చి ధైర్యంగా చెప్పి నిలదీయాలన్నారు .ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ గారు,కూటమి నాయకులు అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో కొత్తగా మంజూరైన సామాజిక భద్రతా (వితంతు) పింఛన్లు పంపిణీ



చల్లపల్లి ఆగస్ట్ 1::ఎల్లో సింగం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వితంతు పెన్షన్ల పంపిణీని ఉదయాన్నే ప్రారంభించారు. గ్రామంలో 32 పెన్షన్లు కొత్తగా మంజూరు అయ్యాయి. ఆయా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందచేశారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు ల చేతుల మీదుగా పెన్షన్లు లబ్ధిదారులకు అందించారు. కార్యదర్శి పీవీ.మాధవేంద్రరావు, ఎస్ఐ సూర్యప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఓబిసి సెల్ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మన్ కు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 1 (ఎల్లో సింగం ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబును ఓబిసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల గ్రంథాలయంలో శాలువాతో సత్కరించి బొకే అందజేశారు ఈ కార్యక్రమంలో ఓ బి సి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు అమడగాని జయప్రకాష్ జిల్లా జనరల్ సెక్రటరీలు రంజిత్ నాయుడు సైదుబాబు సుజాతనగర్ మండల అధ్యక్షుడు కసరబైన లక్ష్మణ్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు రేగళ్ల వీరబాబు బీసీ నాయకులు బొబ్బల వెంకట్ మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## బి.ఎస్ ఎన్ ఎల్ - సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ కేవలం రూపాయికే

గుంటూరు, ఆగస్టు 1:ఎల్లో సింగం న్యూ



బి.యస్.యన్.యల్ సరికొత్త ఫ్రీడం ప్లాన్, కేవలం రూ.1 తో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజిలు ఉచితసింకార్డు ఇవ్వబడుతుందని, ఎం.యన్.పి. వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ సప్పరపు శ్రీధర్ ఒక ప్రకటన లో తెలియచేశారు. సిమ్ కార్డు కావలసిన వారు దగ్గర లోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా కోరారు.

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేత
- రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మందికి రూ.2,750 కోట్ల పింఛన్
- మద్యం కుంభకోణంపై ఆరోపణలు
- రైతులకు రూ.20 వేల 'అన్నదాత' మద్దతు
- గ్రామ అభివృద్ధికి కొత్త నిధులు
- పాఠశాల పర్యటన - హామీల వెల్లువ
- "ప్రజలకు అభివృద్ధి చూపించండి' -స్పీకర్ పిలుపు



అనకాపల్లి:ఎల్లో సింగం

అనకాపల్లి జిల్లా, నాతవరం మండలం, గునుపూడి గ్రామంలో శుక్రవారం పింఛన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా లబ్ధిదారులవద్దకు వెళ్లి, తమ చేతులమీదుగా పింఛన్లు అందజేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏ ఇతర రాష్ట్రంలో జరగని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మన రాష్ట్రంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతోంది" అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగినఅవినీతి విష యాన్ని ప్రస్తావిస్తూ, రెండు రోజుల క్రితం రూ.11కోట్లు బయట పడిన ఉదాహరణను సూచించారు. మద్యం కుంభకోణంలో మొత్తం రూ.10వేల కోట్ల వరకు నిధులు దారి మళ్లించబడ్డాయని ఆరో పించారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్ర ఖజానా ఖాళీ కావడంతో, నూతన ప్రభుత్వం ఆర్థికంగా కష్టపడాల్సి వస్తోందనిస్పష్టం చేశా రు.రాష్ట్రవ్యాప్తంగా 14 వేల పంచాయతీల్లో పింఛన్లు పంపిణీ జరుగుతున్నాయని, ఈ నెలలో మొత్తం 64 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు. నర్సీపట్నం నియోజక వర్గంలో 41,882 మంది లబ్ధిదారులకు రూ.18 కోట్లు, నాతవరం మండలంలో 11,093 మందికి రూ.4.62 కోట్లు ఖర్చవుతోందన్నారు.ప్రత్యేకంగా గునుపూడి గ్రామంలోనే 716 మందికి రూ.27.63 లక్షలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల వితంతు మహిళలకు రూ.700 కోట్లు, కొత్తగా అర్హత పొందిన 1.08 లక్షల మందికి రూ.43.40 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఈ కొత్త లబ్ధిదారుల్లో నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన 750 మందికి రూ.30 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా, అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో మొత్తం రూ.20 వేలు జమ అవుతాయని చెప్పారు. ఇందులో రూ.14వేలు రాష్ట్ర ప్రభుత్వం, రూ.6వేలు కేంద్రప్రభుత్వం అందిస్తుం దన్నారు. ఇది మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. జిల్లాలో మొత్తం 2.31 లక్షల మందికి రూ.161 కోట్లు, నాతవరం మండలంలో 10,596 మందికి రూ.7.42 కోట్లు అందజేస్తున్నట్లు వివరించారు.గ్రామ అభివృద్ధి కోణంలో కూడా స్పీకర్ స్పష్టమైన హామీలు ఇచ్చారు. గునుపూడిలో రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే రూ.49.55 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. తాండవ ప్రాజెక్టుకు ఈ ఏడాది రూ.8 కోట్లు మంజూరు చేయించామని, మరిన్ని నిధులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం స్పీకర్ అకస్మికంగా గునుపూడి జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి, పాఠశాల పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థులకు కావలసిన వాలీబాల్ కోర్టు, కబడ్డీ కోర్టు, ఆట వస్తువులు తానే స్వయంగా అందిస్తానని చెప్పారు. స్కూల్ టాయిలెట్లకు అవసరమైన 16 తలుపులు, స్కూల్ పెయింటింగ్ కోసం నిధులు, విద్యార్థుల కోసం 10 స్టడీ టేబుల్స్ మంజూరు చేస్తానని ప్రకటించారు. తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, గ్రామస్తుల సహకారంతో మరో 10 విద్యార్థుల కోసం 10 స్టడీ టేబుల్స్ మంజూరు చేస్తానని ప్రకటించారు. తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, గ్రామస్తుల సహకారంతో మరో 10 టేబుల్స్ అందించనున్నట్లు తెలిపారు.స్పీకర్ తన ప్రసంగం చివరిలో, "ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం ప్రతి నాయకుని బాధ్యత" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, నందిపల్లి వెంకట రమణ , నియోజకవర్గం జన సేన ఇంచార్జ్ నాయకులు సూర్య చంద్ర,నర్సీపట్నం ఆర్డీఓ వివి రమణ, నాతవరం తహసీల్దారు వేణుగోపాల్ ,నాతవరం మండల అభివృద్ధి అధికారిని,మాజీ ఎంపీపీ లు కొండబాబు ,విజయ్ కుమార్ గునుపూడి గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎస్ స్వామి నాయుడు తెలుగు యువత మండల అధ్యక్షులు శెట్టి లోవ,వెలగల వెంకటరమణ ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కొంద్రు మరిడయ్య వివిధ గ్రామాలనుండి టీడీపీ నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి వితంతు స్పౌజ్ పింఛన్లు మంజూరు

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలతో నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసిన టీడీపీ యువ నాయకులు
- ఎమ్మెల్యే దగ్గుపాటి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



అనంతపురంఎల్లో సింగం

అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి కొత్తగా వితంతు స్పౌజ్ పింఛన్లు మంజూరయ్యాయి. ఇటీవల భర్తలు కోల్పోయి నిస్సాహాయ స్థితిలో ఉన్న మహిళలు స్పౌజ్ పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఈ పింఛన్లను రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు చేసింది. ఇందులో అనంతపురంలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీలకు కలిపి 387 పింఛన్లు మంజూరు చేశారు. ప్రతి నెల వచ్చే పింఛన్ మొత్తంతో పాటు ఈసారి కొత్త పింఛన్లకు 15లక్షల 48వేలు అందనంగా వచ్చింది. ఈ కొత్త పింఛన్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు టిడిపి యువ నాయకులు సుందర్, బోయపాటి అశోక్ తో పాటు ఇతర నాయకులు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. 13, 9, 11, 20, 4 డివిజన్ల స్థానిక టిడిపి నాయకులతో కలిసి లబ్ధిదారులకు నాలుగు వేల రూపాయలు అందజేశారు. కొత్తగా పింఛన్లు అందుకున్న మహిళలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని రోజులుగా ఈ పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నామని కూటమి ప్రభుత్వం ఇప్పుడు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 4వేల రూపాయల పింఛన్ అందిస్తోందని..యువ నాయకులు సుందర్, అశోక్ అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో నియోజకవర్గ వ్యాప్తంగా తొలి రోజే 95శాతంకి పైగా పింఛన్ల పంపిణీ జరిగిందన్నారు. వీరితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాతమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ


### ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు వితరణ



తిరుపతి రూరల్ ఆగస్టు 1/ఎల్లో సింగం

తిరుపతి గ్రామీణ మండలంలోని చిగురు వాడపంచాయతీ కొత్తూ రు హరిజనవాడ లో వెలసిన శ్రీ మాతమ్మ కొలుపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం తపస్సు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. అమ్మవారికి చిగురువాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వార్తాల శివ యాదవ్ కుటుంబ సభ్యులు సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తమ సొంత నిధులు రూ.50 వేలు పినపెద్ద వెంకటరామయ్య, పెద్దలు జయరామయ్య లకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే అమ్మవారి కొలుపు ఉత్సవాల్లో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా ఎంచుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరామయ్య,వి.బాలా యాదవ్, మల్లీశ్వర్ రెడ్డి, నాగరాజు యాదవ్, మునస్వామి, భాస్కర్ యాదవ్, నరేంద్ర,బాలా,, రఫీ, ప్రసన్న,రుద్రయ్య, బాబి, హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పి హనుమంతరావు చౌదరి



కూటమి ప్రభుత్వం అధికారంలో కివచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా అవ్వ తాతలకు పింఛన్లు రేపటి నుండి అన్నదాత సుఖీభవ రైతులకు అకౌంట్లో డబ్బులు ఆగస్టు 15 నుండి స్త్రీ పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంవత్సరానికి గ్యాస్ సిలిండర్ల మూడు పూర్తిగా ఉచితం, పోలీస్ ఉద్యోగాలు ఉపాధ్యాయ ఉద్యోగాలు అలాగే సింగపూర్ నుండిప్రపంచ దేశాల నుండి ఎన్నో కంపెనీలను తెచ్చి నవ్యాంధ్రప్రదేశ్ చక్కగా పరిపాలిస్తూ ప్రజలకు ఏ ఇబ్బందులు వచ్చినా వారి ఇంటికి వెళ్లి ప్రజల బాధలు తెలుసుకుంటూ ఇంకా ఏమైనా బాధలు ఉంటే తీర్చడానికి ఇంటింటి సర్వే చేస్తూ ,ఇది మంచి పరిపాలన ,స్వచ్ఛ పరిపాలన అంటూ ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ,ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు గారు ,ఎప్పటికప్పుడు ప్రజలకు ఏమి చేస్తే మన రాష్ట్రం బాగుపడుతుంది అనే విధంగా సర్వే చేస్తూ ముందుకు సాగుతున్నటువంటి కూటమి ప్రభుత్వానికి మనమందరం మద్దతు తెలియజేయాలని కూటమి ప్రభుత్వం పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్దామని పి హనుమంతరావు చౌదరి అన్నారు

## కూటమి ప్రభుత్వ పాలనలో వివక్ష లేకుండా సంక్షేమ పథకాల అమలు .



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో విజయనగరం శు క్రవారం 41 డివిజన్ లో క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలీ (మను ) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకులు బ్యాండ్ వీధి రాజు గారి ఇంటి వద్ద నుండి "సుపరి పాలన -తొలి అడుగు "కార్యక్రమం డోర్ టూ డోర్ కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో డివిజన్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరువ్వడం జరిగింది . నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు, ఈ కార్యక్రమంలో మణికంఠ రాజు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

- గత ప్రభుత్వం తొలగించిన 1.20 లక్షల పింఛన్ల పుణరుద్ధరణ
- రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కరోజే 1.09 లక్షల మంది వితంతు ఫించన్ల పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది
- ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ అమలు.. 47 లక్షల మంది రైతుల ఖాతాలో నగదు జమ చేస్తాం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రైతు ఖాతాల్లో రూ . రూ.3,156 కోట్లు జమ
- అన్న క్యాంటీన్లను రద్దుచేసి పేదల కడుపు కొట్టిన జగన్ రెడ్డి
- వైకాపా నాయకులు ఆలీబాబా 40 దొంగలు ప్రజలను మోసం చేసేందుకు గ్రామాల్లో తిరుగుతున్నారు.. ప్రజలు వారిని నిలదీయాలని
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, ఆగస్ట్ 1 ఎల్లో సింగ్ న్యూస్**

రాష్ట్రంలో గత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కారణంగా అన్ని వ్యవస్థలు నీర్వీర్యం అయ్యాయని, ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం తులసిపేట గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఇంటి ఇంటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. రూ. 35 నుంచి ప్రారంభమైన పింఛను నేడు రూ. 4 వేలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. 64 లక్షల మందికి రూ. 34 వేల కోట్ల రూపాయలను పింఛన్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 1.20 లక్షల మందికి వితంతు పంఛన్లను తొలగించిందని, వాటిని నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పునరుద్ధరించామని తెలిపారు. వివిధ కారణాల కారణంగా కొన్ని తిరస్కరణ అయ్యాయని, వాటిని పరిశీలించి అర్హత ఉన్న వారికి మంజూరు చేయడం జరుగుతందని హామీ ఇచ్చారు. ఒక్కరోజే 1.09 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, సంక్షేమ పథకాలతో దుసుకుపోతున్న కూటమి ప్రభుత్వం మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరేలా రూ.3,156 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేలు, కేంద్ర ప్రభుత్వం 2,000, మొత్తం 7,000 డైరెక్ట్ గా రైతుల ఖాతాలోకి వేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంఅమలు చేస్తున్నామని, తల్లికి వందనం పథకం కింద అర్హత ఉన్న వారికి ఎంత మంది ఉంటే అంత మందికి మొత్తం రూ. 8,700 కోట్ల రూపాయాలు జమ చేయడంజరిగిందని అన్నారు.సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమాంత రంగాతీసుకు వెలుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, ఆర్డిఓ ఎం. కృష్ణమూర్తి, ఎమ్మార్వో ఆర్. అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్ర కుమార్, గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు వైకాపా నాయకులు ఆలీబాబా 40 దొంగలు ప్రజలను మోసం చేసేందుకు గ్రామాల్లో తిరుగుతున్నారు.. ప్రజలు వారిని నిలదీయండి వైకాపా నాయకులు బాబు షూరిటీ మోసం గ్యరంటీ అంటూ గ్రామాల్లో తిరుగుతున్నారని, అసత్య ప్రసారాలు చేస్తూ ఆలీబాబా 40 దొంగల్లా పర్యటనలు చేస్తున్న వారిని ప్రజలు నిలదీయాలని సూచించారు. గత ఐదేళ్ల పాటు అభివృద్ధి పనులను చేయని వారికి కూటమి గత ఐదేళ్ల పాటు అభివృద్ధి పనులను చేయని వారికి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదన్నారు. రాష్ట్రంలో ఏడాదిలో చేసిన అభివృద్ధి వారి కంటికి కనిపించదా అని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్లను రద్దు చేసిన జగన్ పేదల కడుపు కొట్టారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు, రూ.5 కే అన్నం పెడుతూ రాష్టంలో రోజుకు 2.5 లక్షల మందికిపైగా ఆకలి తీర్చుతున్నామని అన్నారు. రాష్ట్రంలో 3.5 లక్షల పింఛన్లు, 1.20 లక్షల వితంత పింఛన్లు తొలగించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వాటిని పునరుద్ధరించిందని, ఇవి వారి కంటికి కనిపించవా అని ప్రశ్నించారు. గ్రామాల్లో తట్టెడు మట్టితీసి ఒక్క అభివృద్ది పనులు కూడా చేయని వారు నేడు అభివృద్ధి , సంక్షేమంపై మాట్లాడే అర్హత వారికి లేదని అన్నారు.



## లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై తల్లులకు,అంగన్వాడీ టీచర్స్ కు అవగాహన





**కలికిరి ఎల్లో సింగ్ న్యూస్**

మండలం లోని మేడి కుర్తి పి. హెచ్. సి. లో తల్లులకు, అంగన్వాడీ టీచర్స్ కు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి. టి ) పై డాక్టర్ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుచు మన జిల్లా లో లింగ నిష్పత్తి 926ఉందని అనగా 1000మంది బాలురకు 926మంది అమ్మాయిలు ఉన్నారని తెలిపారు. ఆడ పిల్ల ఐన మగ బిడ్డ ఐనా సమానంగా చూడాలని వ్యత్యాసం చూపరాదనీ అన్నారు. గర్భిణీ సమయం లో స్కానింగ్ కేవలం పిండ ఆరోగ్య పరిస్థితి కోసం మాత్రమే చేస్తారణి తల్లులు గమనించగలరు అన్నారు. గర్భం లో పెరిగే పిండం యొక్క లింగం ఆడ లేదా మగ అని తెలుసుకోవడం చట్ట రీత్యా నేరం అన్నారు. అలా లింగం చెపినట్లయితే చట్ట రీత్యా ఇందులో పాల్గొన్న అందరు చట్ట రీత్యా శిక్షర్హులు అన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, సి. డి. పి. ఓ. భారతి, పర్యవేక్షకులు గిరిజ, అరుంధతి, సుధాకర్ ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం 100శాతం పూర్తి

- 101010 నివాసాల వద్దకు నేరుగా వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించిన టిడిపి నాయకులు
- పార్లమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన అనంతపురం నియోజకవర్గం
- పార్టీ శ్రేణులను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- మనం ప్రజలకు మరింత మంచి చేసేలా పని చేద్దామని పిలుపు



**అనంతపురం ఎల్లో సింగ్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమం అనంతపురం అర్బన్ నియోకవర్గంలో వందశాతం పూర్తైంది. అనంతపురం పార్లమెంట్ లోనే అర్బన్ నియోజకవర్గం తొలి స్థానంలో నిలిచింది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు నియోజకవర్గంలో ఒక లక్షా వెయ్యి పది 101010 ఇళ్ల వద్దకు టీడీపీ నాయకులు కార్యకర్తలు నేరుగా వెళ్లారు. ఆ ఇంటి సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించి రిజిస్ట్రేషన్ కూడా చేశారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. పార్టీ ప్రతిష్టాక్మంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయడానికి కష్టపడిన క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ ఇన్ ఛార్జ్ లను, అనుబంధ కమిటీల నాయకులను, కుటుంబ సాధికార సారథులు, టిడిపి నాయకులు, కార్యకర్తలను అభినందించారు. నెల రోజుల పాటు నాయకులంతా తనతో పాటు ప్రజల మధ్యనే ఉండి..ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. వైసీపీ నాయకుల విషప్రచారాన్ని, కుట్రలను ఎదుర్కొంటూ టిడిపి శ్రేణులు ముందుకు కదిలారన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం రోజు చెప్పిన విధంగా అనంతపురం పార్లమెంట్ లో మనం అగ్రస్థానంలో నిలిపాన్నారు. ఏడాది పాలన పై అన్ని చోట్ల మనకు మంచి స్పందన వచ్చిందని.. అదే సమయంలో కొన్ని సమస్యలు కూడా ప్రజలు చెప్పారన్నారు. వీటి పరిష్కారానికి నాతో పాటు టిడిపి నాయకులంతా కృషి చేద్దామన్నారు. ప్రజలకు మనం మరింత మంచి చేసేలా రాబోయే రోజుల్లో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో మనకు ఓట్లు వేశారని.. వారికి మనం బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు...

## పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా పింఛన్లు పంపిణీ చేసిన నాగార్జున కిమిడి



**విజయనగరం: ఆగస్టు 1 ఎల్లో సింగ్ న్యూస్**

పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని నాగార్జున అన్నారు. శుక్రవారం విజయనగరం 48వ డివిజన్లో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ కు మతిభ్రమించింది

- అభివృద్ధి చేస్తూ, సంక్షేమం అందచేస్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్ మతిభ్రమించిన మాటలు మాట్లాడుతున్నాడు
- మంత్రుల ఇళ్లపై దాడులు చేయండి,హత్యలు చేయమంటారా" అన్న జగన్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని మట్టికరిపించే ప్రయత్నం
- ఓటమిని జీర్ణించుకోలేని జగన్, రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే కుట్రలకు పాల్పడుతున్నాడు, జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు
- మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెనకేసుకోస్తున్నావు జగన్...నువ్వసలు మనిషివేనా అంటూ మండిపడ్డ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి / శ్రీకాకుళం, ఎల్లో సింగ్ న్యూస్

ఐదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకాక, ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి, ఆనాటి ప్రతిపక్ష పార్టీ నేతలను, సామాన్య ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసి, 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘోరంగా ఓటమి చెందటం వలన ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డికి మతి భ్రమించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందిస్తూ ఉంటుంటే అది చూసి ఓర్వలేక, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే జీర్ణించుకోలేక ప్రజా ప్రభుత్వంపై జగన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి అచ్చెన్న మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆస్తులను లూటీ చేసి, వేల కోట్లు దోచుకున్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు తన అసలైన రూపాన్ని మరోసారి బయటపెట్టారని అన్నారు. రాష్ట్ర మంత్రుల ఇళ్లపై దాడులు చేయండి అనే పిలుపు ఇచ్చిన జగన్ హత్యా రాజకీయాలకే ప్రాతినిధ్యం వహిస్తున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

**ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలే తీర్పు చెప్పారు**

వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో జరిగిన విపరీతమైన అవినీతిని ప్రజలు మర్చిపోలేరని, ప్రభుత్వ శాఖలన్నింటినీ తన దొంగ రాజకీయాలకు వాడుకున్న జగన్ రెడ్డి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకునే దిశగా రాజకీయ అరాచకాన్ని ప్రోత్సహిస్తున్నాడని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాలను వెనక్కి తొక్కి, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, ఉద్యోగాలు, అభివృద్ధిని మట్టికరిపించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికీ గుర్తుండిపోయే దాడుల రాజకీయాలను జగన్ రెడ్డి ప్రోత్సహించాడని, అందుకే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసారని అన్నారు. గతంలో విశాఖ స్టీల్ ఫ్యాక్టరీను కాపాడిన కార్యకర్తలపై దాడులు చేయించి, హిందూపురం, మంగళగిరి, భీమవరం తదితర చోట్ల ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు చేయించిన గుండా జగన్ రెడ్డి అని మండిపడ్డారు. మీడియా, సోషల్ మీడియా వేదికల్లో ప్రజల స్వేచ్ఛను అణచివేతకు గురిచేసిన సంగతి ప్రతిఒక్కరికి గుర్తు ఉన్నాయని, ఇప్పుడూ అదే ముద్రతో తిరిగి దాడుల రాజకీయాన్ని తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు అని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

**అవినీతి పాలనకు మరో పేరు జగన్ రెడ్డి**

2024లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డికి, ఆయన పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పారు. కూటమిని గెలిపించి, అభివృద్ధికి, సంక్షేమానికి ఓటు వేశారు. అయినా తన పరాజయాన్ని జీర్ణించుకోలేని జగన్, ఇప్పుడు అశాంతిని రెచ్చగొట్టే కుట్రలు చేస్తుండటం దురదృష్టకరం. జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజలు ఓట్లు కాదు కదా కనీసం రోడ్లమీద కూడా తిరగనివ్వరని పరిస్థితి తలెత్తుతుందన్నారు. అవినీతి పరులను, దొంగలను, బెట్టింగ్ ఆడే వారిని, సంస్కారం లేని వ్యక్తులను వెనకేసుకొచ్చే జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంత్రి చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ఒక మహిళ శాసనసభ్యురాలని అసభ్యకరంగా మాట్లాడి, వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్ రెడ్డిని, అవినీతి చేసి జైలు లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం విడ్డూరంగా ఉందన్నారు. తన కారు కింద పడి మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయిన గంజాయి ముఠా నాయకులను, రౌడీ షీటర్ లను,మదమెక్కి స్త్రీలను అగౌరవంగా మాట్లాడుతున్న సంస్కారం లేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణాలు మొదలు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కలెక్షన్లు వసూలు చేశారని ఇవ్వని కంపెనీలను బెదిరించి రాష్ట్రం వదిలి వెళ్ళే విధంగా చేశారని వారి అవినీతిలో జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందని ఆరోపించారు.

**శాంతి, భద్రతలకు కట్టుబడి ఉన్నాం**

కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితంగా పని చేస్తోంది. పింఛన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్స్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డ్రోన్ సాయంతో సాగు, విద్యుత్ సరఫరా వంటి మంచి పథకాలను అమలు చేసి, అభివృద్ధి దిశగా ముందుకెళు తున్న రాష్ట్రంలో అశాంతికి తావు లేదని, శాంతిని భంగం చేయాలనుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజలు మమ్మల్ని ఆదరించిన నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా శాంతి, అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పని చేస్తామని, నకిలీ పోరాటాల వెనక దాగి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు వృథా అవుతాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులకు కూడా తన వ్యవహార శైలిని మార్చుకోకుండా తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఎవరిని వదలం, కేసులు పెడతామంటూ బెదిరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారికి ఓట్లు వేసే పరిస్థితి ఉండకపోగా రోడ్ల పైన కూడా తిరగనివ్వరని హెచ్చరించారు.

**రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా అడుగులు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు అహర్నిశలు ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటూ దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులను తీసుకువస్తున్నారని కొనియాడారు. సింగపూర్ పర్యటన వలన కూడా రాష్ట్రానికి 45 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి రానున్నాయని ఇలాంటి ప్రయత్నం గత ప్రభుత్వంలో జరిగిందా అని జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం,గత ప్రభుత్వంలో జరిగిందా అని జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం, పల్లె ప్రగతి, పారిశ్రామిక వికాసమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. పేదలకు అండగా, యువతకు అవకాశాలుగా, రైతులకు మద్దతుగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రతి నిర్ణయం, ప్రతి ఆర్థిక కేటాయింపు కూడా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదం చేసేలా తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రివర్గం, ప్రజాప్రతినిధులు అందరూ కూడా సమిష్టిగా ఒకే దిశగా ముందుకు సాగుతున్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడమే కాకుండా, మరిన్ని ప్రజల కొరకు కొత్త పథకాలు రూపొందిస్తూ అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. రాష్ట్రంలో మహిళలు, యువతీ యువకులు, వ్యాపారవేత్తలు అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అయితే జగన్మోహన్ రెడ్డి తన ఉనికి కోసం పరామర్శల పేరుతో తిరుగుతూ రాష్ట్రంలో అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

# వితంతువులకు భరోసా - ఎన్.టి.ఆర్.సామాజిక పెన్షన్‌లు

- నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు
- రంగన్నగూడెంలో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక కొత్త పెన్షన్లు పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు



బాపులపాడు ఎల్లో సింగ్ న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశానుసారం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఈరోజు ఉదయం జీవిత భాగస్వామి విభాగంలో వితంతువులకు కొత్తగా మంజూరైన ఎన్. టి. ఆర్. భరోసా సామాజిక పెన్షన్ లను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు పల్లగాని వీరాంజనేయులు, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు చేతులుమీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత నవంబరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ తీసుకుంటూ చనిపోయినవారి భార్యలకు మరుసటి నెల నుంచి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత వై.సి.పి. ప్రభుత్వంలో 2019 మే నెల నుంచి 2024 అక్టోబరు మధ్య కాలంలోపెన్షన్ తీసుకుంటున్న భర్తను కోల్పోయిన మహిళలకుపెన్షన్ మంజూరుకాలేదని,ఇలా మిగిలిపోయినవారిని గుర్తించి ఈనెల నుంచి వారికి జీవిత భాగస్వామి కేటగిరి క్రింద పెన్షన్ లను మంజూరు చేసినట్లు తెలిపారు. వితంతువులు ఈ పెన్షన్ ను ప్రతి నెల 1వ తారీఖున సరియైన సమయంలో తీసుకుని వారి అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టి.డి.పి. బి.ఎల్.ఎ.లు కసుకుర్తి వేణుబాబు, బత్తిన గంగాధర్, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, మరీదు తిరుపతిరావు, అలుగుల ఆనందబాబు, బెజవాడ శ్రీనివాసరావు, దువ్వూరి ఏసురాజు, తొమ్మండ్రు ఆనందబాబు, బత్తుల సాంబశివరావు, దేవరపల్లి రవి, కాకరపర్తి వెంకటరత్నం, పంచాయితీ కార్యదర్శి పి. కృష్ణకాంత్, సచివాలయం సిబ్బంది జె.రామకృష్ణ, ఎమ్.శివపార్వతి, ఎస్.సామ్రాజ్యం, ఎమ్.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**- పాకాల మండలం శంఖంపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**- శంఖంపల్లి పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.**

**- ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతీ నెల 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం.**

**- వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్ళి పింఛను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అధికారులు,కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు.**

పాకాల ఆగస్టు 1/ఎల్లో సింగం

చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం శంఖంపల్లి పంచాయతీలోని ఆగస్టు 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులు, వృద్ధులు, ఒంటరిమహిళలకు అధికారులు,కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లిఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదిన క్రమం తప్పకుండా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు.దానిలో భాగంగా శు క్రవారం శంఖంపల్లి పంచాయతీలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు.పాకాల మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛను 100% పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరిన ఆయన ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని తెలియజేశారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు వెళ్తానని ప్రజలకు ఎమ్మెల్యే గారు తెలిపారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని తెలిపిన ఆయన ప్రజా సమస్యలు ఉంటే స్థానిక నాయకుల ద్వారా కానీ మండల నాయకుల ద్వారా కానీ త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం



నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా పని చేస్తున్నాం

**- ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్న తీరు అభినందనీయం**

**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

చిత్తూరు (ఢిల్లీ) ఆగస్టు 1/ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా ఏపీ కూటమి ఎంపీల బృందం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలియజేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఢిల్లీ పార్లమెంటు సమావేశాలు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ఏ.పీ.సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం శాఖల వారీగా అందిస్తున్న తోడ్పాటు అభినందినీయమని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. ఇదే మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో చిత్తూరు పార్లమెంట్ ను ప్రగతి పథం వైపు అడుగులేయించాలన్నదే తన సంకల్ప మన్నారు. ఈ నేపథ్యంలోనే లోకసభలో ఏపీ కూటమి ఎంపీల బృందం తమ వాణిని వినిపిస్తోందన్నారు.ఏరోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం బనకచర్ల, హంద్రీనీవాకు సంబంధించిన అంశాలను పార్లమెంటులో లేవనెత్తి కార్యరూపం దాల్చేవ్విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు.అదేవిధంగా రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు వంటి విషయాలను ఎన్డీఏ సర్కార్ ముందుంచి, ఫలితాలను రాబట్టే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు.అమరావతి అభివృద్ధికి సహకారం మామిడిరైతుల సమస్యకు పరిష్కారమైన



మార్గమైన మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మామిడి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, వారి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ వివరించారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



తిరుపతి రూరల్ ఆగస్టు 1/ఎల్లో సింగం

నవ్యంధ్రప్రదేశ్ సృష్టికర్త, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు చంద్రగిరి నియోజకవర్గ %మీూా% పులివర్తి నాని ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ మండలం సప్తగిరి కాలనీ పంచాయతీ నందు బూత్ ఇన్చార్జిలు,%ఖూా% ముఖ్య సభ్యులు మరియు సచివాలయం సిబ్బంది తో కలిసి ఆగస్టు 1 తేదీ ఉదయం 7 గంటల %చీ=%- భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పాల ముంతల సుబ్బు యాదవ్ చంద్రగిరి నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు మరియు 334/337వ బూత్ ఇంచార్జ్ కార్యక్రమంలో సప్తగిరి కాలనీ పంచాయతీ అధ్యక్షులు అల్లా బాషా, గోపి, కేశవ, నెల్లూరు నారాయణ, వెంకటసుబ్బమ్మ, రమేష్, చాణిక్య, వెంకటాచలం, సుబ్రమణ్యం ఆచారి, అప్పిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అవాస్తవాలు ప్రచారం చేసిన సాక్షిపై చర్యలు తీసుకోవాలి

**-దుష్ప్రచారాలను ప్రచారం చేయడం సాక్షిగా అలవాటే**

**-సాక్షిపై మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు**

రాజకీయ దురుద్దేశంతో సాక్షి ఛానల్ అవాస్తవాలు ప్రసారం చేస్తుందని అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. నిన్నటి రోజున మూడో పోలీస్ స్టేషన్ ఎదుట నివాస స్థలాల కోసం ట్రాన్స్ జెండర్ లు నిర్వహించిన ధర్నాను వక్రీకరించారని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు కుల సంఘాల పేరుతో నివాస స్థలాలు ఇప్పిస్తామని ట్రాన్స్ జెండర్ లను మోసం చేయడంతో నగరంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అయితే సాక్షి మీడియా ఛానల్ ఎలక్ట్రానిక్స్ మీడియా నందు టిడిపి నాయకులు మోసం చేశారంటూ ఛానల్ లో నందు స్క్రోలింగ్స్ వేశారు. రాజకీయ దురుద్దేశంతో ఇలాంటి చర్యలకు సాక్షి మీడియా సాక్షి ప్రతినిధులు పాల్పడుతున్నారని తెలిపారు. అయితే ఈ ఘటనలో తెలుగుదేశం పార్టీ నాయకులకు గాని, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులకు గాని ఎటువంటి సంబంధం లేదు. కావున ఇలాంటి చర్యలకు పాల్పడిన సాక్షి ఛానల్ ఎడిటర్, అనంతరం జిల్లా సాక్షి ప్రతినిధి, మరియు సాక్షి ఛానల్ పై చర్యలు తీసుకోవాలని అనంతపురం టిడిపి నాయకులు మూడో పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు సరిపూటి శ్రీకాంత్, శివ, ఆటో హబ్ దాదు, నాగార్జున, జయరాం నాయక్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయశ్రీ



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్

శుక్రవారం ఆగస్టు ఒకటి సులూరుపేట మండలంలోని మన్నరపోలూరు వద్దకల వి ఎం ఆర్ నగర్ నందు స్థానిక సులూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పలువురు వృద్ధులు పేదలకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు వారికి స్థానికంగా ఉన్న రోడ్లు సరిగా లేవని అదే విధంగా తాగునీటి కొరత అధికంగా ఉందని మరియు విద్యుత్ సరఫరా సక్రమంగా ఇదని పలు రకాలు అయినటువంటి సమస్యలను సూళ్లూరుపేట శాసన సభ్యురాలు అయిన డాక్టర్ విజయశ్రీ దృష్టికి తీసుకురావడం జరిగింది అందుకు వారు వాటన్నిటికీ కూడా సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందని సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో సులూరుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్ సులూరుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి ఏజీ కిషోర్ దంతాల రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అవినీతిలో కింగ్ జగన్మోహన్ రెడ్డి

- ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ కు ఇంకా బుద్ధి రాలేదు
- జగన్ తప్పు తెలుసుకోకపోతే ఓట్లు కాదు కదా ప్రజలు రోడ్లమీద కూడా తిరగనివ్వరు
- జగన్ అవినీతి పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్ళింది.
- పక్క ఆధారాలతోనే లిక్కర్ స్కామ్ లో చెవిరెడ్డి అరెస్టు
- భారతదేశంలో నెంబర్ వన్ ముఖ్య మంత్రి చంద్రబాబు..



తిరుపతి ఆగస్టు 1/ఎల్లో సింగం

రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలనను చిత్కారించుకుని 151 ఎమ్మెల్యే సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకను జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని, జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజలు ఓట్లు కాదు కదా కనీసం రోడ్లమీద కూడా తిరగనివ్వరని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం తన స్వగృహంలో తుడా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. అవినీతి పరులను, దొంగలను, సంస్కారం లేని వ్యక్తులను వెనకేసుకొచ్చే జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంత్రి చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ఒక మహిళ శాసనసభ్యురాలని అసభ్యకరంగా మాట్లాడి, వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్ రెడ్డిని, ఒక తల్లిని అనరాని మాటలను అని వ్యక్తిగత దూషణలు చేసిన వల్లభనేని వంశీ లను పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం విడ్డూరంగా ఉందన్నారు. వాళ్ళు ఏమన్నా గాంధీలు నెహ్రూలా అని ఏద్దేవా చేశారు. తన కారు కింద పడి మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయిన గంజాయి ముఠా నాయకులను, రౌడీ షీటర్ లను,మదమెక్కి స్త్రీలను అగౌరవంగా మాట్లాడుతున్న సంస్కారం లేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణాలు మొదలు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కలెక్షన్లు వసూలు చేశారని ఇవ్వని కంపెనీలను బెదిరించి రాష్ట్రం వదిలి వెళ్ళే విధంగా చేశారని వారి అవినీతిలో జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందని ఆరోపించారు. 2014 నుంచి 2019 వరకు ప్యాలెస్ లో కూర్చొని పరిపాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుని దాచుకున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులకు కూడా తన వ్యవహార శైలిని మార్చుకోకుండా తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఎవరిని వదలం, కేసులు పెడతామంటూ బెదిరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారికి ఓట్లు వేసే పరిస్థితి ఉండకపోగా రోడ్ల పైన కూడా తిరగనివ్వరని హెచ్చరించారు. దేశంలోని అతిపెద్ద కుంభకోణాలలో ఒకటైన రాష్ట్రంలో జరిగిన లిక్కర్ స్కాం కుంభకోణంలో ప్రజాధనాన్ని వాటాలు వేసుకొని వైసిపి నాయకులుపంచు కున్నారని విమర్శిం చారు. ప్రతినెలా 500 కోట్లు దోచేశారన్నారు. ఈ లిక్కర్ స్కామ్ లో చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పక్క ఆధారాలతోనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆయన పీఏ లు, గన్ మ్యాన్ లు ఎక్కడెక్కడ డబ్బులు తీసుకొచ్చారు ఎక్కడ దాచిపెట్టారు ఎవరెవరికి ఇచ్చారు వారి వాహనాలు ఎక్కడ తిరిగాయి సాటిలైట్ ఆధారాలు సైతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ లు అహర్నిశలు ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటూ దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులను తీసుకువస్తున్నారని కొనియాడారు. 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేణిగుంట సమీపంలో తీసుకువచ్చిన అనేక కంపెనీలు నేటికీ వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. భారతదేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు సేవలను అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మహిళలు, పౌరులు వ్యాపారవేత్తలు అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అయితే జగన్మోహన్ రెడ్డి తన ఉనికి కోసం పరామర్శల పేరుతో తిరుగుతూ రాష్ట్రంలో అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి ఇలానే వ్యవహరిస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఇరకం దీవి ప్రజలను అన్ని విధాల ఆదుకుంటాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ ఆగస్టు ఒకటి

తడ మండలం ఇరకం దీవిని. కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర సందర్శించడం జరిగి నది బీవీ పాలెం నుండి పడవలో ప్రయాణం చేసి ఇరకం గ్రామం చేరుకున్నారు ఇరకం గ్రామంలో జరిగిన గ్రామసభలో కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మరియు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ఇరకం గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు.గ్రామంలో స్కూల్ కి వెళ్ళేందుకు పిల్లలు అవస్థలు పడుతున్నారని, గ్రామస్తులందరికీ తడ చుట్టుపక్కల ఇళ్ల స్థలాలు మంజూరు చేపిస్తే అక్కడికి వచ్చేస్తామని తెలిపారని,కాబట్టి తడ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించి ఇరకం గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ నెల 14 వ తేదీ 2.50 సెంటు లెక్కన ఇస్తామని కలెక్టర్ తెలిపారు.

**ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ**

గ్రామంలో కొత్తగా 95 కొత్త పెన్షన్ మంజూరు అయ్యాయని, రేపు రైతులందరికీ మొదట విడతగా రైతు భరోసా పడుతుందని, ఇది మనందరి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని తెలిపారు. పై కార్యక్రమంలో ఆర్డీవో ఇ కిరణ్ మై,మాజీ ఎంపీ, ఎమ్మెల్యే తెదేపా ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం,జడ్పిటిసి ఇందుమతి, జయపాలు, సెల్వం,పళని, సుధా, శ్రీనివాసులు, వేలూరు చంద్రయ్య, సుధాకర్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

సీతంపేట ఆగస్టు 1 (ఎల్లో సింగం)

బొలెరో, టీవిఎస్ ఎక్సెల్వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గరుగుబిల్లి ఎస్ఐ పి ప్రసాదనాయుడు తెలిపినవివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం కురుపాంనియోజకవర్గంగరుగుబిల్లి మండలం ఎర్రన్న గుడి జంక్షన్ వద్ద పార్వతీపురంనుంచి పాలకొండ వైపు వస్తున్న బొలెరో వాహనం ఎదురుగావస్తున్న టీవి ఎస్ ఎక్సెల్ వాహనాన్ని గుర్తించక పోవడం వల్లే ఈప్రమాదం జరిగినట్టు ప్రాథమికంగా గుర్తించినట్టు చెప్పారు.ద్విచక్ర వాహనదారునికి కుడి కాలు, కుడి చేతికి బలమైనగాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐతెలిపారు. క్షతగాత్రుడిని వైద్య సేవలు నిమిత్తం పార్వతీపురంఏరియా ఆసుపత్రికి తరలించారు

## కొత్త పింఛన్లతో వితంతువుల ఆనందం

### ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

ఈనెల నుంచి వితంతువులకు కొత్త పింఛన్ల మంజూరుతో సర్వతా ఆనందం చూస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. శుక్రవారం బొబ్బిలి మండలంలో గల గున్నతోటవలస గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 1,08,239 వితంతు పింఛన్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో భాగంగా బొబ్బిలి నియోజకవర్గానికి కొత్తగా 787 వితంతు పింఛన్లు మంజూరయ్యాయి.ఈ సందర్భం గా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు హాయంలో తొలిసారిగా పింఛన్లను ప్రవేశ పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ దే అని అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో సకాలంలో పింఛన్లు అందక పేదలు ఇబ్బంది పడేవారని అన్నా రు, కూటమి ప్రభు త్వం అధికారంలో కి వచ్చిన తరువా త ఎటువంటి ఆర్థి క ఇబ్బందులు ఉన్నాకూడా ప్రతిఒక్కరికి ఒకటవ తేదీన పింఛన్లను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.ఈ కార్యక్రమంలో



టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లా డ.భాస్కరరావు, బొబ్బిలి మండ లం టీడీపీ అధ్య క్షులు వాసిరెడ్డి. సత్యనారాయణ, గున్నతోటవలస సర్పంచ్ సింగన పల్లి.ఈశ్వరరావు, ఎంపీడీవో పి. రవికుమార్,అధి కారులు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు పెన్షన్ అందించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం ,ఆగస్టు 01/ (ఏల్లో సింగం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, కడ పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఈరోజు అవ్వ తాతలకు పెన్షన్ అందజేశారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డ్లో పెన్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అవ్వ తాతల మొహంలో సంతోషం చూసేందుకు ప్రతి నెల ఒకటో తేదీ ఉదయాన్నే ఫించని అందజేసినట్లు చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన మాట ప్రకారం పించన్ ను పెంచినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన మాట ప్రకారం పించన్ ను పెంచినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలని అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జిమ్ దాము, మైనారిటీ నేత జాకీర్, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వం ప్రతీ హామీని అమలు చేస్తుంది

- రేపు రైతుల ఖాతాల్లో తొలి విడత డబ్బులు జమ చేస్తాం
- అన్నదాత సుఖీభవ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు
- సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



దర్శి, ఎల్లో సింగం

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం నాడు ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. శనివారం జరగనున్న సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను సహచర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డా. గొట్టిపాటి లక్ష్మీ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. హెలిపాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ॰%॰% అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూడా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచినట్లు గుర్తు చేశారు. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను జమ చేశామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా నేడు రాష్ట్రవ్యాప్తంగా స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా లక్ష వితంతు పింఛన్లను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మొత్తం రూ.7,000 చొప్పున జమ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న బాపట్ల ఆర్డిఓ గ్లోరియా

కర్లపాలెం, ఎల్లో సింగం

శుక్రవారం ఉదయం కర్లపాలెం మండలం ఎం వి రాజుపాలెం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ తో కలిసి బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా పెన్షన్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మొట్టమొదటి నెరవేర్చిన హామీ... పెన్షన్ల పంపిణీ కార్యక్రమం. నాడు చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీ... నిస్సందేహంగా ప్రతినెల మొదటి రోజు మొదటి జామున పెన్షన్ పంపిణీ చేయటం.ఆ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఉన్న పార్టీ నాయకులను ప్రభుత్వ అధికారులను సమన్వయపరిచి టాన్చనంగా నెలలో మొదటి రోజున మొదటి గడియలో పెన్షన్ పంపిణీ చేయడం ప్రజలలో కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తిని కలిగిస్తుంది.బాపట్ల ఆర్డిఓ గ్లోరియా మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు.ఈ



పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, ప్రభుత్వాధికారులు తదిరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగం పొందిన యువకులకు డా పర్రె కోటయ్య అభినందనలు

(2025 ఆగష్టు 01, బాపట్ల, ఎల్లో సింగం )



శుక్రవారం వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో బాపట్ల జిల్లా పరిధిలో సెలెక్ట్ అయ్యిన యువతి, యువకులకు జై భీమ్రావు భారత్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పర్రె కోటయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు.జీవితలో మరో కొత్త అధ్యాయం కు శ్రీకారం చుడుతున్న సెలెక్ట్ అయిన అభ్యర్థులందరూ ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఉద్యోగం సంపాదించడమే కాదు చట్టాన్ని అమలు చేసే విషయంలో ఎటువంటి రాగద్వేషాలకు తావివ్వకుండా పనిచేయాలని డా పర్రె కోటయ్య కోరారు.

## పదవీ విరమణ ఆత్మీయ సభలో ఆర్డిఓ గ్లోరియా



( 2025 ఆగష్టు 01, బాపట్ల టౌన్, ఎల్లో సింగం )

బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ ప్రాంగణంలో పదవీ విరమణ ఆత్మీయ అభినందన సభ ఓ ప్రత్యేక సంత్సురూపంగా నిర్వహించబడింది.


ఈ కార్యక్రమానికి బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగి విజయ్ కుమార్ కు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్డిఓ గ్లోరియా మాట్లాడుతూ...ప్రభుత్వ సేవలో విజయ్ కుమార్ ఈ అవధిలో చేసిన కృషిని కొనియాడుతూ, వారు చూపిన నిబద్ధత, శ్రమ శ్లాఘనీయం అని పేర్కొన్నారు.తమ జీవిత కాలాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన వీరికి రాష్ట్రం ఎప్పటికీ రుణపడి ఉంటుందని ఆర్డిఓ చెప్పారు. పదవీ విరమణ అనంతరం కూడా వారు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఉత్తమమైన భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా పని చేయ్యాలని

### ,ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్న తీరు అభినందనీయం : చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు ఆగష్టు 01/ (ఏల్లో సింగం)

ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా, ఏపీ కూటమి ఎంపీల బృందం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు ఆయన వెల్లడించారుఢిల్లీ పార్లమెంటు సమావేశాలు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..., ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం.., శాఖల వారీగా.., అందిస్తున్న తోడ్పాటు అభినందినీయమని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. ఇదే మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు.., ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో చిత్తూరు పార్లమెంట్ ను ప్రగతి పథం వైపు అడుగులేయించాలన్నదే తన సంకల్పమన్నారు. ఈ నేపథ్యంలోనే లోకసభలో ఏపీ కూటమి ఎంపీల బృందం తమ వాణిని వినిపిస్తోందన్నారు.ఏరోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం-బనకచర్ల, హంద్రీనీవాకు సంబంధించిన అంశాలను పార్లమెంటులో లేవనెత్తి.., కార్యరూపం దాల్చేవ్విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు వంటి విషయాలను ఎన్డీఏ సర్కార్ ముందుంచి, ఫలితాలను రాబట్టే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. అమరావతి అభివృద్ధికి సహకారం మామిడిరైతుల సమస్యకు పరిష్కారమైన



మార్గమైన మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మామిడి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, వారి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ వివరించారు.

## చిత్తూరు, పలమనేరు, మదనపల్లి డివిజన్ లలో రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

### -రాష్ట్రఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి

పలమనేరు,

చిత్తూరు, పలమనేరు, మదనపల్లి డివిజన్ లలో రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయాలి అనిరాష్ట్రఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పలమనేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రివర్యులు పాల్గొన్నారు. అనంతరం పలమనేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జిల్లా ఆర్ అండ్ బి అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే %చీ%. అమర్నాథరెడ్డి డిసిసి బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంత్రివర్యులు మాట్లాడుతూ చిత్తూరు ,మదనపల్లి, పలమనేరు డివిజన్ పరిధిలో %వీణ=, ూ౧%, నాబార్డ్ కింద మంజూరైన రహదారి అభివృద్ధి పనులను త్వరితగతిన టెండర్ ప్రక్రియను పూర్తిచేసి, 6 నెలలలోపు రహదారి పనులు పూర్తి చేయాలనిఅధికారులకుఆదేశించారు పదవీ విరమణ అనంతరం కూడా వారు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలుతెలియజేస్తూ, ఉత్తమ మైన భవిష్యత్తు కోసం శు భాకాంక్షలు తెలిపారు.



# కూటమి ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతగా పనిచేస్తుంది

- ఆర్థిక సమస్యల వెంటాడుతున్నప్పటికీ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు
- సూపర్ సిక్స్ . . సూపర్ సక్సెస్
- ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి
- అన్నదాత సుఖీభవ ద్వారా రేపటి రోజు రైతుల ఖాతాలకు రూ. 7 వేలు జమ
-యువతకు ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానం
-పలమనేరు ఎమ్మెల్యే



బైరెడ్డిపల్లి, పలమనేరు, ఎల్లో సింగం

రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిబద్ధతతో అమలు చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం బైరెడ్డిపల్లి గ్రామంలో సుపరిపాలనలో %-% తొలి అడుగు కార్యక్రమంలో పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమర్నాథ్ రెడ్డి, డిసిసిబి చైర్మన్, అమాస రాజశేఖర్ రెడ్డి తో కలిసి, పలమనేర్ ఎమ్మెల్యే కార్యాలయం నందు పత్రికా సమావేశం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఆర్ అండ్ బి మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకం సూపర్ సక్సెస్ అవుతున్నదని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందుతున్న తీరు ప్రతి నియోజకవర్గం లో ప్రజల వద్దకు వెళ్లి వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు పర్యటనలో భాగంగా పలమనేరులో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలను కలిసినప్పుడు కూటమి ప్రభుత్వం పరిపాలన, పనితీరు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్రాన్ని డిజిటల్ హబ్ గా తయారు చేయాలని, ఎపిలో పెట్టుబడులు ద్వారా ఎకో సిస్టం అభివృద్ధి చేయాలని చూస్తున్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలువెంటాడుతున్నప్పటికీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి మరువలేదని తెలిపారు. గతంలో కుటుంబంలో ఒక బిడ్డకు మాత్రమే వర్తించే పథకాన్ని తల్లికి వందనం పథకం ద్వారా 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న ప్రతి బిడ్డకు ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నది అని తెలిపారు. మహిళల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి గతంలో ఆడవారి కష్టాలను చూసి దీపం పథకం ద్వారా గ్యాస్ స్టవ్ లు, సిలిండర్లు పంపిణీ చేశారని, ప్రస్తుతం దీపం- 2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు హామీ ప్రకటించడం ద్వారా ప్రతి నెల రూ.350 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగిందని, ఈ ఖర్చు ప్రభుత్వానికి భారమైనప్పటికీ ఆగస్టు 15 నుండి రాష్ట్రంలోనీ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు ఆగస్టు 2న రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. పది ఎకరాల రైతులకు డ్రిప్ 90 శాతం అందిస్తున్నామన్నారు. త్రాగు, సాగునీరు అందిస్తున్నారని, పంటలకు గిట్టుబాటు ధరలు అమలు చేస్తున్నామన్నారు. గతంలో అనేక ఆంక్షలతో అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరలేదని, ప్రస్తుతం అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటన ద్వారా వేలాది కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలు తీసుకురానున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక పారిశ్రామికవాడ ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలో సుమారు రూ.76 వేల కోట్ల రూపాయలతో పరిశ్రమల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, దీని ద్వారా భవిష్యత్తులో దాదాపుగా 50వేల మంది యువతకు ఉపాధి దొరకనుందని తెలిపారు. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక ఇంటి నుండి ఒకరికి నైపుణ్యత పెంచి ఒక పారిశ్రామిక వేత్త తయారయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర రాజధాని అమరావతి మరియు పోలవరం ప్రాజెక్టు పనులు సరవేగంగా ముందుకెళ్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో పలు రోడ్లు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు కనెక్టెడ్ ఉందని ఈరోజు కేంద్ర ప్రభుత్వ శాఖల మంత్రి తిరుపతి పర్యటన సందర్భంగా వారి దృష్టికి ఈ సమస్యని తీసుకొని పోయి పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని మంత్రివర్యులు తెలిపారు, పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టడం జరిగింది. కొన్ని వేల కోట్ల రూపాయలతో గుంతలు లేని రోడ్లు నిర్మించడం జరిగిందని తెలిపారు, పల్లె పండగ వాతావరణం లో 4000 కోట్ల రూపాయలతో గ్రామాలలో సిసి రోడ్లు, అప్రోచ్ రోడ్లు నిర్మించడం జరిగిందని తెలిపారు.అంతకు మునుపు పలమనేరు ఎమ్మెల్యే బైరెడ్డిపల్లి నందు జరిగిన సమావేశంలోమాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడుస్తున్న నేపథ్యంలో వాడవాడకు తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంచలంచెలుగా పూర్తి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నిర్వీర్యమై కుంటుపడిన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను ముఖ్యమంత్రి పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రజా రంజక పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గతంలో అందిస్తున్న సామాజిక పెన్షన్లను రూ. 3,000 నుండి పెంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద రూ.4,000 అందించడం జరిగిందన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయంతో కలిపి రూ. 7,000 రైతులు ఖాతాకు ఆగస్టు 2న జమ చేయనున్నామని తెలిపారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ పారిశ్రామిక వాడలు ఏర్పాటుకు పెట్టుబడులను ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని రహదారుల మరమ్మతులలో భాగంగా రోడ్ల పైన గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. త్వరలో పలమనేరు %-% క్రిష్ణగిరి నాలుగు లైన్ల రోడ్లు ఏర్పాటుకు అనుమతులు మంజూరు కానున్నదన్నారు.

## గ్రామీణ జర్నలిస్టులకు గౌరవం -సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

(విజయవాడ డెస్క్ )ఎల్లో సింగం

విజయవాడ: గుంటూరు జిల్లా గ్రామీణ విలేఖరుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, సి.ఆర్. మీడియా అకాడమీ తరపున పునశ్చరణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులు తెనాలి పట్టణంలోని ప్రముఖ తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆగష్టు 2, 3 తేదీలలో జరగనున్నాయి. శనివారం (2025, ఆగష్టు 2న) ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం అధికారికంగా ప్రారంభం కానుంది. ప్రారంభ సభ అనంతరం తరగతులు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ రెండు రోజుల పునశ్చరణ కార్యక్రమంలో, జర్నలిజానికి సంబంధించిన సమకాలీన అంశాలపై విశ్లేషణ జరుగుతుంది. మొదటి రోజు:సోషల్ మీడియా యుగంలో మీడియా పాత్రజర్నలిజంలో నైతిక నిష్ఠమీడియాలో నూతన ధోరణులురెండో రోజు:విలేఖరుల నుంచి డెస్క్ ఏం కోరుకుంటుంది?గ్రామీణ వార్తల ప్రాముఖ్యతకథన రచనలో నైపుణ్యాలుపత్రికా భాషలో మెళకువలుస్మార్ట్ రిపోర్టింగ్ పద్ధతులుఈ శిక్షణ శిబిరంలో అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టులు ప్రసంగించి విలేఖరులకు విలువైన మార్గదర్శనం అందించనున్నారు. గ్రామీణ విలేఖరులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసులోని నిందితునికి శిక్ష విధించిన కోర్ట్



( 2025 ఆగష్టు 01, అద్దంకి, ఎల్లో సింగం )

బాపట్ల జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసులోని నిందితునికి శుక్రవారం కోర్ట్ 4 సం.ల జైలు శిక్ష, రూ.20,000/- నగదు జరిమాను విధించింది.నేరం చేసిన వ్యక్తికి కోర్టులో శిక్ష పడినప్పుడే బాధితుడికి మనం న్యాయం చేసినట్లు అవుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పేర్కొన్నారు. అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో 2019 సంవత్సరంలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన కేసులో నిందితునికి 4 సంవత్సరాల జైలు శిక్ష, మరియు రూ.20,000/- నగదు జరిమానాగా విధిస్తూ ఆగస్ట్ 1 వ తేదీన శుక్రవారం ఒంగోల్ 7వ ప్రత్యేక ట్రైల్ ఎస్సీ ఎస్టీ కోర్ట్ న్యాయమూర్తి రాజా వెంకటాద్రి తీర్పు వెలువరించారు. ఫిర్యాది ఊయ్యాల రాంబాబు అద్దంకి కి చెందిన వడ్డెర కులస్థురాలైన పల్లపు రమాదేవిని 2005 సంవత్సరంలో ప్రేమ వివాహము చేసుకున్నారు. వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానము. సుమారు ఆరు సంవత్సరాల కిత్రము భార్య భర్తల మద్య మస్పర్ధాలు ఫిర్యాది ఊయ్యాల రాంబాబు అద్దంకి కి చెందిన వడ్డెర కులస్థురాలైన పల్లపు రమాదేవిని 2005 సంవత్సరంలో ప్రేమ వివాహము చేసుకున్నారు. వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానము. సుమారు ఆరు సంవత్సరాల కిత్రము భార్య భర్తల మద్య మస్పర్ధాలు వచ్చి వారు వీడి వీడిగా ఉంటున్నారు. తరువాత పల్లపు రమాదేవి అద్దంకి మండలము తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన ముద్దాయి అట్లూరి నాగ సత్యా నారాయణతో సహ జీవనం చేస్తూ, అద్దంకి పట్టణంలో మారుతి వైన్స్ వద్ద బట్టి క్లోట్టు పెట్టుకొని జీవిస్తూ, తన వద్ద ఉన్న తన పెద్ద కుమారుడు ప్రదీప్ కుమార్ ను ఫిర్యాది వద్దకు పంపడంతో, ఆ విషయమై ఫిర్యాది ఆమెతో వాదన పడుతూ ఉండగా ఈ క్రమములో ముద్దాయి కల్పించుకొని, బట్టి కొట్టులో ఉన్నచాకుతో దాడి చేసి పిర్యాదిని గాయ పరచగా, ఫిర్యాది సిహెచ్సి అద్దంకిలో చికిత్స చేయించుకుంటూ ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు అప్పటి అద్దంకి బట్టి కొట్టులో ఉన్నచాకుతో దాడి చేసి పిర్యాదిని గాయ పరచగా, ఫిర్యాది సిహెచ్సి అద్దంకిలో చికిత్స చేయించుకుంటూ ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు అప్పటి అద్దంకి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ.సుబ్బరాజు ప్రస్తుత అద్దంకి ఇన్స్పెక్టర్ క్రైమ్ నెంబర్ : 21/2019 సెక్షన్ 324 ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 3(2) ఎస్సీ ఎస్టీ యాక్ట్ గా కేసు నమోదు చేసినారు.సమర్ధవంతంగా కేసును దర్యాప్తు చేసి భౌతిక సాక్షాదారాలను కోర్టులో సమర్పించిన అప్పటి దర్యాప్తు అధికారులను, కోర్టులో కేస్ ట్రయిల్ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటూ సాక్షులకు తగిన రీతిలో తర్పీదు ఇచ్చిన పోలీస్ అధికారులను, కోర్ట్ మానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in